కామమునకై పూజ్యుడగు పినతండ్రిని పోగొట్టుకునేందుకు

షాక్ తగిలించాడు

[చిన్నకథ]

‘ఇట్టి దారుణకృత్యానికి కారణమైన దాంపత్యమంటే హేమకు భీతికలిగింది. కాని కాలం తీసుకురాగల మార్పు నంతటినీ తీసుకువచ్చింది.’

రచయిత :

కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్.యం.ఇ.

౧

మోహనరావు దిగాలుపడి చతికలబడ్డాడు కుర్చీలో. సేలంపంచి కుచ్చిళ్లు చెడిపోయాయి అతడు కాలిమీద కాలువేసి మెలిపెట్టి కూచోడంవల్ల.

ఆచింతలోకూడా అతడు సిగరెట్టు విడవలేదు. ఆసిగరెట్టునుండి పొగ రింగురింగులుగా మేఘములవలె ఎగురుతోవుంది. ఆసమయంలో అతని ముఖముపై కనుపించు ముడతలు అతడు ఏదో గాఢంగా ఆలోచిస్తున్నాడని చెప్పకయే చెపుతూవుంది.

అతనిదృష్టి శూన్యమైన ఆ గదిలో ఒక చీకటిమూలపై లగ్నమైవుంది. అతని హృదయం ఆందోళనాపూరితమై కలవరపడుతూవుంది.

ఆమోహానుని గదికి ప్రక్కగదిలో, మోహన్‌రావు పెంపుడు తండ్రి నరసయ్య మంచంమీద పడుకుని వున్నాడు, రోగంతో మూలుగుతూ.

ఆతని ఒక్కొక్క మూలుగు మన మోహనరావుకి సూదిపోటులావుంది. ఆపాదమస్తకం అతనిని అసహ్యించుకొంటున్నాడు మోహానుడు.

అతని మూలుగువిని ‘అయ్యో దేవుడా’ అంటూ పళ్లు పటపట కొరికాడు మోహానుడు. ‘నాదారికడ్డురాకపోతే నాకింత కోపంఎందుకు వస్తుంది?’

ఆసమయంలో అతని మనస్సీమలో తలపులు మెరుపుతీగలాగున పరుగెత్తాయి. ఆఉదయాన వైద్యుడు చెప్పినమాటలు ఏదేనా చిన్న షాక్ తగిలితే అతని అసువులు అంతరించిపోతాయి, అని.

ఆమాటలు అతని చెవిలో ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. షాక్ షాక్ అని ఏదో గొణుక్కున్నాగాడు మోహానుడు. అతని ఆలోచనాపరంపరలు ఒకానొక అవ్యక్త వ్యక్తి అడుగుల చప్పుడువల్ల అరికట్టబడ్డాయి. అవ్యక్తి మెల్లగా వచ్చి ద్వారమువద్ద నిలిచింది. తలుపుచప్పుడైంది. చటుక్కున అతని దృష్టి ఆనూతనవ్యక్తిమీదకు పోయింది.

౨

ఆవ్యక్తి దివ్యసుందరమైన స్త్రీ విగ్రహం. ఆమె అతని కనులకు విందుకలిగించింది. ఆమె ముఖంలో మందహాసం తొణికిసలాడుతూ వున్నది. ఆమెకళ్ళలో అపూర్వమైన వెలుగు కనుపిస్తోంది. ఆమె కోరచూపులతో మోహానునివైపు కొంటెతనంగా చూస్తోంది. అతడామెవైపు చూస్తూనేవున్నాడు. కాని అతని దుర్మార్గపు ఆలోచనవల్ల అతడు ఎదుటిఆమెను గుర్తింపలేకపోయాడు.

ఆమె ‘మోహాన్!’ అని అతిఅప్యాయంగా పిలిచింది. అమృదుమధురస్వరం అతని చెవికి సోకుటతోడనే

చటాలున లేచి ఒక్కగంతు వేసాడు తలుపువద్దకు. మరుక్షణంలో హేమలతను– ఆమెపేరు హేమలతలెండి– అతని కౌగిటిలోకి లాక్కున్నాడు.

చెట్టుని మెలివేసుకొనే తీగిలాగున పెనవేసుకుపోతుం దనుకున్నాడు మోహనుడు.

కాని ఆమె 'మోటమనిషివోయి, మోహన్! నీవు. నాచీరసాగసంతా చెరిపేశావు' అంటూ అతని కౌగిలినుండి తప్పించుకుని దూరంగానుంచుంది. అతడు నిరుత్సాహంతో కుర్చీలో కూలబడ్డాడు.

అతడు నిరాశతో కూలబడితే దగ్గరగావచ్చి 'మోహన్! మీ అక్కగారికి ఎట్లావుంది' అని అడిగింది హేమ, అతని బుగ్గలు సాగతీస్తూ మృదువుగా.

'ఇంకా ప్రమాదమేమి రాలేదు హేమా!' అని అతిశాంతంగా సమాధానంచెప్పాడు ఎదురుగుండా బల్లమీదవున్న ఫోనుపై దృష్టి నిలిపి మోహనుడు.

'అయితే వైద్యుడు ఏమన్నాడు' అని ఆతురతతో అడిగింది హేమలత తన రెండుచేతులు అతని భుజంమీద వేసి.

ఆమె రెండుచేతులు తన చేతులలోనికి తీసుకొని ఆమెవైపు ఏదో వికారంగాచూస్తూ 'కొంచెం షాక్ తగిలితేచాలు చచ్చిపోతాడు'అని చెప్పాడు వైద్యుడు. ఆలా అంటూ మోహనుడు వికటహాసం చేసాడు.

'ఆహా! ఎంత దురదృష్టవంతుడు' అని ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచింది హేమలత.

మోహనునికళ్లు మెరుస్తూవున్నాయి. వాటిలో ఏదో రహస్యందోగ్యతకమౌతూంది. 'నామాట విను. హేమా! అతడుఏమాత్రం బెదిరినా చావు తప్పదనిచెప్పాడు వైద్యుడు' అని అతిగంభీరంగా చెబుతున్నాడు మోహనుడు.

3

హేమలత తన చీర చెరగులు సద్దుకుంటోంది. ఆమెకు అతనిమాటలు అర్థంకాలేదు. అలా అనడంలో ఆతని ఉద్దేశ్యంఏమో ఆమెకు గోచరించడంలేదు. తన చీరమడతలమీదవున్న దృష్టిని ఒక్కసారి ఆ వికారస్వరూపుని ముఖంపైకి ప్రసరించింది. అతనిముఖంలో అతడేదో విషాదకరమగుపని తలపెట్టినట్టు ఆమెకు ఆసయంలో గోచరించింది. ఆమెకు అది ఏమిటో తెలుసు.

ఆ చెడుగును చెప్పుటకు సంశయించి నాలిక కరచుకొంది. 'మోహన్! నీ యుద్దేశ్యమేమో నాకర్థంకావడం లేదు' అని ఎదో తడుముకుంటున్న దానివలె తన చూపును వేరుదిక్కుకు మార్చేసింది.

'కొంటెదానా! ఏమీలేదు ఏమాత్రం బెదురుపుట్టించే షాక్ ఐనా సరేచాలు, అతని ప్రాణాలు తీసేయగలవు. ఆ తరువాత...'అని ఏదో చెప్పబోయాడు.

చప్పున అతనికడ్డంవచ్చి గద్గదికస్వరంతో 'మోహన్, మోహన్, అడిగానీ, మోహన్! చూసీ, దయవుంచి ఆదారుణకృత్యం మాత్రం చేయకుఅని అతని రెండుచేతులూ పట్టుకుంది. ఆమెకళ్ళలో జాలికనుపిస్తోంది. ప్రాధేయపడుతూ అతని ముఖంవంకే చూస్తూవుంది.

నిశ్చేష్టురాలై నిలుచున్న హేమలతను తన మోటుచేతులతో హృదయమునకు అదుముకున్నాడు. అతడు ఓకచేతితో ఆమె వీపుపైన తట్టుతూ 'హేమా! నీవు పసిపిల్లవు. నీవే దీనికికారణము. అతడేగా మన సుఖస్వప్నములకు అంతరాయం కలిగిస్తున్నాడు. మన దారికడ్డంపడే యీ కొండచెలవను తొలగించడం ముఖ్యంకాదా!' అని వికటంగా నవ్వుతూ అన్నాడు.

'కాని...అది' అని మాటలకై వెతుక్కోసాగింది హేమలత.

'హేమా! నామాటవిను మా తండ్రికి ధనంలేదు. అతడు కట్నములు యీయలేడు. మా అక్కగారికి డబ్బుఅంటేఆశ. కట్నంలేనిదే పుస్తి కట్టనీయడు. అందులోనూ పూర్వాచారపరాయణుడు. మనం వేరు వేరు శాఖలకు చెందినవాళ్లం. శాఖాంతరవివాహం చేయడానికి అతను ఎంతమాత్రం ఒప్పుకోడు. ఈ ముసలిపీనుగులు మనమాటలు వినరు. కాబట్టి మన ప్రేమలతకు కుఠారమయ్యే యీ నరసయ్యను యీ లోకంనుంచి పంపివేస్తే మన పీడ వదలుతుంది. దానికి పెద్దప్రయత్నం అక్కరలేదు. ఒక్కచిన్న షాక్ చాలు, ఈ స్థితిలో మనపని నెర

వేయుతుంది. దాంతో నేను ధనవంతుడనవుతాను. మన యిష్టానికి ఆటంకంవుండదు. మీ తండ్రికూడా నా ధనంచూచి అంతశ్శ్లాఘావివాహం చేయడానికి వెనుతీయడు' అని ముగించాడు వుపన్యాసం.

'మోహన్! వద్దు మోహన్! అట్టి దారుణకృత్యానికి నీ హృదయంలో తావియ్యకు. మనవివాహబంధమునకు అనుమతి యియ్యనంతమాత్రంచేత అతన్ని చంపతలచడం అమానుషంకాదా' అని అతిఆవేశంతో చెప్పింది.

'నాతత్వం నీకింకా అర్థంకాలేదు, హేమలతా! అతనంటే నాకు అపరిమితమైన అసహ్యం. విషంలా చూస్తాను. అతనితో సహపంక్తిని భోజనంచేయడం, అతనితో మాట్లాడడం అంటే ఎంతో హేయంగా తలుస్తున్నా. ఇంత ఎందుకు? అతని కొంపలోవుండడమే నాకు యిష్టంలేదు. ఈవిషయమై అతనితో అనేకసారులు చెప్పాను. కక్కా! డబ్బుకి నేను లెక్కచేయననికూడా చెప్పా. కాని అతని హృదయం పాషాణం లాంటిది... నీవు ఏమిచెప్పినాసరే నీవులేకుండా నేను ఒక్కక్షణమైనా జీవించివుండలేను అన్నాడు.

అతడు ఆమాటల్ని చెబుతూన్నంతసేపూ అతని కళ్లలో నిస్పృహా నిరాశ తాండవమాడుతో వున్నాయి. తెలియకుండానే అతడు చేతులు నలుపుకుంటున్నాడు. అతని గుండెల్లో రైళ్లు పరుగు పెడుతూవున్నాయి. అతని కంఠస్వరంలో ఉద్రేకంచేత వణుకుబయలుదేరింది.

౪

హేమలత నిరుత్సాహురాలైంది. కాని ఆశారేఖ ఆమె హృదయమున మెఱసింది. 'మోహన్! అతనితో వాదించి నీ కోరికకు ఆమోదించేటట్లు చెయ్యి. అతడు మానవమాత్రుడు. నీకన్న అతనికి ఎవరున్నారు? అతడు అభిప్రాయంమార్చుకోవచ్చును. ఈ దారుణప్రయత్నం మాను' అంది ఆమె.

'సింహం తనగర్జన మార్చుకోగలదా? ఈ పరసయ్యాగారు తన అభిప్రాయం మార్చుకోనడం అట్టిదే అన్నాడు అతడు.'

ఈమాట ఆమెచెవులకు సోకినంతనే చటాలునలేచింది, చీరను ఒకసారి జాడించింది. 'చాలా చీకటిపడిపోయింది. అట్టే ఆందోళనపడి ప్రమాదంతీసుకురాకు. కాలమూర్తి అంతా చక్కబెట్టుతాడు. కాని నీవు ఏ దారుణకృత్యము చేయననిమాత్రం వాగ్దానంచెయ్యి' అని అతి మధురంగా వేడుకుంది ఆమె.

సిగరెట్టువెలిగించి ఒక ఊదు ఊది 'ఆలాగే, హేమా!' అన్నాడు.

హేమలత కష్టంమీద మోహనుని వదలిపెట్టి మెల్లగా ఆగదివీడిపోయింది.

౫

మోహనుడు ఆ కుర్చీమీద తల జేరవేసి ఒక పెద్దకఠినసమస్య ఆలోచించువానివలె ఆలోచనలో మునిగిపోయాడు. ఆశూన్యగృహంలో, మోహనుని పైశాచికకళ ఆవేశించింది. 'హేమలత పసిపిల్ల. దానికి నాపాటిజ్ఞానం ఎక్కడిది? బెదురుపుట్టించే చిన్నచప్పుడు– దానితో మా కక్కయ్య ఫయిసలా. ఇది చాలాసులభమైన విషయం' అని ఏదో గొణుక్కుంటూ వికటంగా వెకిలి నవ్వు నవ్వుకుంటూ కూచున్నాడు. పినతండ్రిని చంపుటకు నిశ్చయించుకున్నాడు.

వెంటనే, కాలుస్తూవున్న సిగరెట్టు క్రిందపడవేసి కాలితో నలిపేశాడు పగతీర్చుకుంటున్నట్టుగా.

దుష్టచింతలనుండి మనసును త్రిప్పడానికి ఎంతో ప్రయత్నించాడు. కాని ఏమీచేయలేక అట్లాగే మొద్దులా కుర్చీలో కూలబడివున్నాడు. అతని మనోనేత్రమునకు తన పినతండ్రి మంచంమీద మూలుగుతూ పొర్లుతూవున్న దృశ్యము ప్రత్యక్షమైంది. 'నేను అతనిని చంపితే ఎవరికి తెలుస్తుంది? నన్నడిగేవారెవరు ఎందుకుచంపావని? నేను మెల్లగా అతని గదిలోకిపోయి గభీమని పెద్దచప్పుడు చేస్తేచాలు. ఆ ధ్వనికి అదిరిపడి అతనిలోని చిలక లేచిపోతుంది. అతనిని చంపాలంటే చంపగలను. అతనిప్రాణాలు నాపిడికిటిలోవున్నవి యిప్పుడు' అని వికట

టంగా కులికాడు. తనలో తాను వితర్కించుకున్నాడు.

అతనిని చంపడం చాలాసులభం అనుకుంటూ యింకోసిగరెట్టు వెలిగించి గుప్పు గుప్పున వూదుతూ ఆ గదిలో అటు యిటు తిరుగుతున్నాడు, ఉద్రేకంతో కంగారు మృగం లాగ. సిగరెట్టు వెలుగుతుండగానే పిచ్చిగా అగ్గిపుల్లలు వెలిగిస్తూనే వున్నాడు మనస్సు స్థిమితంలేక.

'అతనిని చంపడమా'విడిచిపెట్టడమా' అనేదే అతడు ఆలోచించే విషయం. దానినే తరచి తరచి ఆలోచిస్తూన్నాడు పళ్ళుబిగించి బుర్రగోక్కున్నాడు.

పెంచి పెద్దవానినిచేసిన పినతండ్రా? అందమైన సుందరి హేమా? యీ రెండింటిలోను దేనిని వరించుటో అతనికి ఏమీ తోచడంలేదు. వాటిని తరచి తరచి తుదకు సుఖమునేకోరాడు. పినతండ్రిపీడ వదల్చుకోడానికే అంతరంగమున నిశ్చయించుకున్నాడు.

ఎట్లా ఆ పని చేయుటమో అని తత్తరపడ్డాడు. ఆ హడావిడిలో అతనికళ్లకు ఆగదిమూల ఒకబల్లమీద అతనిని వెక్కిరిస్తూవున్న ఒక గాజుకూజా కనుపించింది.

౬

వెంటనే ఆ కూజాను దొరకపుచ్చుకుని పినతండ్రి పడుకొనివున్న గదిగుమ్మంవద్దజేరాడు ఒక గంతులో. ఒకక్షణంఆగి తలపరికించి మెల్లగా గది తలుపుతోసాడు. ఆగది అంతా కళావిహీనంగావుంది. పిల్లిలాగ మెల్లగా బొటనవ్రేళ్ళమీద నడిచి మంచంసమీపానికి వెళ్లాడు. మంచంకేసి చూడగానే పినతండ్రి పాలిపోయినముఖం కనుపించింది. అతనిశరీరం అంతటా శాలువకప్పబడివుంది. కండ్లు అర్థనిమీలితాలుగా వున్నాయి. నోరు తెరువబడివుంది. అతనిని ఆస్థితిలోచూస్తే ఎల్లాంటివానికైనా భయం పుట్టితీరుతుంది. భయంకరంగానేకాదు ఆ గది అంతా నిశ్శబ్దంగావుంది. ఒకమూల కనుకనుకు మంటో వున్నది హరికేన్‌లాంతరు.

మోహనుడు యిదిఅంతా చూచాడు. ఒక దీర్ఘశ్వాస తీసుకున్నాడు. 'ఎవ్వరికీ తెలియదు' అనుకుంటూ ఆ కూజాను నేలనుపేసి కొట్టుటకు పైకియెత్తాడు చేయి. కళ్ళు మూసుకుందామని ప్రయత్నించాడు. కాని అతని దృష్టిని ఆకర్షించిందామంచంమీది పినతండ్రి శరీరం.

వొక అర్ధనిముషంలో విద్యుల్లతలాగు వొక కాంతిపుంజము అతనిశరీరంలో పాకినది. చప్పున అతని బాల్యావస్థ అతనికండ్లకు కట్టినట్లైంది. బాల్యంలో తాను అతని వడిలోకూచుని మీసాలులాగడం,

అయోడైజ్డ్

సార్సామృతము (రిజిష్టర్డ్)

శ్రేష్ఠమైన సుగంధిపాలతో తయారుచేయబడినది. రక్తదోషమును, రక్తహీనతను నివారించును.

గనోరియా, జీర్ణించిన సవామేహములు, కొరుకుడు, (ఉపదంశ) రాచకురుపు, గజ్జి, దురద, మేహపొడలు, ఆమవాతము, వాతరక్తము మొదలగు వ్యాధులను పోగొట్టి, రక్తమును అభివృద్ధి పరచును. సార్సామృతము బహుమంది ప్రముఖుల యోగ్యతాపత్రములు పొందినది.

కేటలాగునకు వ్రాయుడు. 8 ఔన్సుల సీసా రూ 1—8—0.

సార్సామృతం డిపో, బిసెంటురోడ్డు, బెజవాడ.

అతడు తనబుగ్గలు చిదిపి ముద్దుపెట్టుకోడం ప్రవాహంలా ప్రవహించింది అతని మెదడులో. అన్నిటికన్నా అతను తన్నువీపున ఎక్కించుకుని గుర్రంలాగ ఎగిరినవిషయం మరీ అతనిహృదయమును వూపేసింది. దానితో అతనిహృదయం నవనీతంలాగ మారిపోయింది. రెండు వేడికన్నీటిబొట్లు రాలాయి. తాను తలపెట్టిన దారుణకృత్యానికి పశ్చాత్తాపబడ్డాడు. పైకిఎత్తిన చేయివణుకుతో క్రిందికి జారిపోయింది.

౭

అతనిబుద్ధి మారిపోయింది. 'నేను నా ప్రేమమూర్తి తండ్రికి కించత్తైనా హానిచేయను' అనుకున్నాడు. వెనక్కితిరిగి పోబోయాడు. కాని నరాలు దుడుకుగాకొట్టుకునే ఆ కంగారులో కాలుజారింది ఆ నున్నటి గచ్చుమీద. అతడు జారడంతో చేతిలోనున్న గాజుసూజా క్రిందపడి పప్పుపప్పైంది. మోహానుడు చప్పన లేచి కుంటుకుంటూ బయటికిపోయి భయంతో చూడసాగాడు.

'షాక్! షాక్! అయ్యో తండ్రీ! చనిపోయావా ఏమి?' అని కంగారుగా తనకితానే ప్రశ్నించుకోసాగాడు పిచ్చిగా. ఆగాజుముక్కలుచూస్తే మోహానునికే భయంవేసింది. కాని వాటినిచప్పన పోగుచేసి మంచంక్రిందకి తోసేశాడు. చప్పున తనగదిలోకి పరుగెత్తాడు. అతనిముఖంమీద కత్తివేసినా నెత్తురుచుక్క కనుపించలేదు, ఆసమయమందు. ఆపాలిన ముఖంతో అతడు కుర్చీలో కూలబడ్డాడు.

౮

'కూనీ' అని హేమలత చెప్పిన మాటనిజమే. అక్షరాలా నిజమైంది. ముందుగా ఆమెకు తెలియజేయాలి ఈ దారుణవార్త అనుకుంటూ ఆ వణికేచేత్తోనే ఫోనుతీసి క్వీన్ మేరీకాలేజి హాస్టల్ వార్డెన్కు ఫోనుచేసాడు హేమలతను పిలవమని. అతని కంగారుచూచి వార్డెన్ వెంటనే హేమలతను పిలిచింది.

మరుక్షణంలో మోహానుని హృదయాధిదేవత అతనితో ముచ్చటింప మొదలుపెట్టింది. 'హేమా! నిన్ను వెంటనే చూడాలనివుంది' అని నత్తిగా మాట్లాడాడు. ఆ ఆందోళనలో మరుమాటలేదు. ఫోనుపెట్టేశాడు, ఇంక ఏమిమాట్లాడ్డానికి తోచక.

అతని హృదయంలో గాలిదుమారం రేగింది. 'నేనెందుకీ దారుణం తలపెట్టాలి? ఎందుకు చేయాలి? కూనీ! కూనీ!' అని విచారిస్తున్నాడు.

గుండెలు కవుక్కుమంటూ ఆ గదిలోకి పరుగెత్తుకొచ్చింది హేమలత.

మాటలు తడబడుతూ వుండగా 'ఎందుకింత హడావిడి' అని ఆమెను ఎదురుకొని స్వాగతం ఈయబోయాడు మోహన్. రెండుచేతుల

వైద్యయోగరత్నావళి

450 పుటలు — మూడు రూపాయిలు.

మద్రాసు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ మెంబరు బ్రహ్మశ్రీ పండిత ములుగు రామలింగయ్యగారిచే సంపాదితము. ఇందు గవర్నమెంటువారు 1936-వ సంవత్సరమున నూతనముగ ప్రకటించిన ఆథరైజుడు లిస్టు (List of Raw drugs & Medicinal preparations of Indian Medicine for use in the institutions of Indian Medicine issued under G. O. No. 2411,P.H., dated 4th October 1929) 3-వ షూర్బు ప్రకారము ఆయుర్వేదౌషధముల ప్రకరణము లన్నియు జేర్చబడి వివరింపబడినవి. అనుబంధములో మరికొన్ని ఆయుర్వేదయోగములును, కొన్ని ముఖ్యమగు యునానిసిద్ధయోగములును జేర్చబడినవి. మరియు సందు వ్యాధుల కేయే యౌషధము లుపయోగింపవలసినదియు వివరింపబడినది.

ఆంధ్రభూమి బుక్ డిపో—వేపేరి, మద్రాసు.

త్రిపుర జేత

మృత్యుంజయ ప్రసాదము

జీవశక్తి కోల్పోయి,
బ్రతుకుపై రోత పుట్టి
లోలోపల కృశించు
ఆర్తజీవుల పాలిటికి
సంజీవనియైన

జీవని

(రిజిష్టర్డ్)

దీర్ఘపరిశోధనాఫలితము,
చిరతరానుభవ సిద్ధము
అయిన మా

జీవని

శరీరమునకు కాంతి,
బుద్ధికి వికాసము,
చిత్తమునకు స్థైర్యము
నిచ్చువరప్రసాదము

క్షయ, మధుమేహము, రాచకురుపులు, నరముల బలహీనత, బుద్ధిక్షయము, ముదిమి— వీనికి వజ్రకవాటము.

జీవని

ద్రవము 3 ఔన్సులు సీసా రు. 2-8-0
30 మాత్రలు సీసా రు. 2-8-0

మృత్యుంజయఫార్మసీ

బెజవాడ.

తో తన తలకాయ పట్టుకొని 'ఏమిటి, నీ బాధకు కారణం?' అంది హేమలత.

'నా పినతండ్రిని మింగేశాను, హేమా, 'అని ముఖం బల్లనేసి కొట్టుకున్నాడు.

'చనిపోయాడా? వైద్యునికి కబురుపంపావా' అని దడచేత నిలువలేక బల్లకి జేరబడింది ఆమె.

మోహనుడు తల పంకించాడు. 'నీవుచేయకపోతే చెప్పు. నేనుచేస్తా' అని ఆదుర్దాగా ఆఫోనుతీసింది. అతడు నిరుత్తరుడుకావడంచేత ఎందుకేనా మంచిదని ఫోనుచేసింది.

వారిద్దరూ ఆరోగివున్న గది లోకి పోయారు. ఆనిర్జీవప్రతిమను తదేకదృష్టిగా చూశారు. హేమ వంగి శరీరం తాకిచూసింది. కాలు చేతులు చల్లగావున్నాయి. నుదురు హిమంలాగుంది. తెల్లని శాలువా పూర్తిగా కప్పి వొక నిట్టూర్పు విడిచింది.

'నా తండ్రీ!' అంటూ బావురుమన్నాడు మోహనుడు.

హేమలత నిబ్బరంగా నిలబడింది. ఆమెకళ్లలో భయం, కోపం మిళితమైనట్టు గోచరిస్తూ వున్నాయి. ఆమె ఆశ్చర్యంతో నోరు నొక్కుకుంటూ 'ఓరి, పాపి! ఎంత పని చేశావంటూ' ఆ గాజు ముక్కలకేసి చూడసాగింది.

౪

అతడు ఆమె తీక్షణవీక్షణాలకు తాళలేకపోయాడు. 'హేమా! నేను చేయాలనుకోలేదు. కాని విధి నిర్ణీతం యిలావుంది. నేను జారిపడ్డాను-' అని ఏమో జాలిగా చెప్పబోయాడు. కాని వాకిట అడుగుల చప్పుడు వినబడింది.

డాక్టరు రామారావువచ్చాడు- మంచంమీదవున్న దేహాన్నిచూసి తలపూపేశాడు- 'నేనుఅనుకుంటునేవున్నాను- పాపం- ఎంతబాధపడ్డాడో! ఎంతసేపైంది ప్రాణం పోయి? మోహన్!' అని వారివంకచూశాడు రామారావు, విచారంతో ఆ శవంపైపుచూస్తూ. 'చెప్పలేనండి అన్నాడు మోహన్,

వెంటనే రామారావు ఆ శవముపై కప్పిన శాలువతొలగించి తాకిచూసి మరల శాలువ కప్పివేసాడు- 'పాపం! ఐదారుగంటలకు పూర్వం యీలోకంనుండి పోయివుంటా' డన్నాడు-

ప్రేమకై కాదు కామమునకై పూజ్యుడగు పినతండ్రిని పొగొట్టుకొన్నందుకు ఆమోహనుని విచారానికి అంతులేదు-

ఇట్టి దారుణకృత్యానికి కారణమైన ఆదాంపత్యమున్న మొదట్లో హేమకు భీతికలిగింది- కాని కాలం తీసుకురాగల మార్పునంతటినీ తీసుకువచ్చిదానినిఅంతనూ మరపింపజేసింది.

వారిదాంపత్య ప్రథమఫలంగా వొకపుత్రుడుపుట్టాడు - అతడే అపరనరసయ్యగారి అవతారం అని లోకులకూత-